# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గురువారం 11 సెప్టెంబర్ 2025


## విద్యార్థుల కళాత్మక ప్రతిభకు వేది కకళా ఉత్సవ్ 2025.

**రాయచోటి; సెప్టెంబర్ 10: ప్రభాతవార్త**

విద్యార్థులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీలలో రాయచోటి లోని డైట్‌లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడతాయి. జిల్లా స్థాయి నుండి మొదటి బహుమతి గెలుచుకున్నవారు అక్టోబర్ 24, 25 తేదీలలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొంటారు. కళా ఉత్సవ్ 2025 పోటీలలో పాల్గొనేవారు తమ పేర్లను కళా ఉత్సవ్ నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి వాట్సాప్ నెంబర్ 9440146825 కు పంపి ముందస్తుగా నమోదు చేసుకోవాలి.




## కుక్కను చంపిన పులి... భయబ్రాంతుల్లో గ్రామస్తులు

**మదనపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



కురబలకోట మండలం లోని ఎగువ చెన్నామర్రి వద్ద హార్స్లీ హిల్స్ అటవీ సమీపంలో మంగళవారం రాత్రి పొలం దగ్గర కట్టేసి ఉంచిన కుక్కను పులి చంపింది. గ్రామస్తుల వివరాల మేరకు ఆర్. రెడ్డి శేఖర్ రెడ్డి పొలం దగ్గర వారి పెంపుడుకుక్కను ప్రతి రోజు రాత్రి సమయం లో కాపలాగా చెట్టుకు కట్టేసేవాడు ఈ క్రమంలో మంగళవారం రాత్రి చెట్టుకి కట్టేసి ఉన్నపెంపుడు కుక్క ని చంపేసి అడవికి తీసుకెళ్లిందని బుధవారం తెల్లవారి పొలం వద్దకు వచ్చి చూడగా కుక్క లేకపోవడం తో రక్త మరకలు ఉండడంతో భయందోళనకు గురయ్యారు. ఈ విషయం స్థానికులు లకు తెలపగ స్థానికులు అందరు అక్కడికి వచ్చి అటవీశాఖ వారికీ తెలియజేయడం జరిగింది అటవీ శాఖ వారు వచ్చి అడుగు జడలు చూసి పులి అని నిర్ధారించారు. ఫారెస్ట్ ఆఫీసర్ జయరాం ఊర్లో స్థానికులకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మహిళల సాధికారత కోసమే మిషన్ శక్తి పథకం

### మహిళల భద్రత-సాధికారతపై సంకల్ప కార్యక్రమం ... జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్






**రాయచోటి; సెప్టెంబర్ 10: ప్రభాతవార్త**

మహిళల భద్రత మరియు సాధికారతను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మిషన్ శక్తి పథకాన్ని ప్రారంభించిందని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ పిజిఆర్ కార్యాలయంలో నిర్వహించిన మహిళల భద్రత-సాధికారతపై సంకల్ప కార్యక్రమలో భాగంగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకంలో భాగంగా సంకల్ప కార్యక్రమాన్ని జిల్లాలో 2 సెప్టెంబర్ నుండి సెప్టెంబర్ 12 వరకు నిర్వహిస్తున్నలు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళల భద్రత మరియు రక్షణ కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాలను, చట్టాలను, ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నింటి పై అవగాహన, సద్వినియోగం చేసుకోవడం కోసం మిషన్ శక్తి పథకంలో భాగంగా సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాల నందు బేటీ బచావో బేటీ పఢావో, మహిళల భద్రత, చట్టపరమైన అవగాహన, ఉన్నత విద్య, వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మహిళలు-కౌమార బాలికల ఆరోగ్యము, పోషకాహారం, సమాజంలో జరిగే క్రైమ్ లు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే సమాజంలో మన చుట్టూ మహిళలపై జరిగే అక్రమాలను ప్రశ్నించే విధంగా, చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా మహిళలు ముందుకు రావాలని కోరారు. అలాగే ఈ అవగాహన కార్యక్రమాల నందు సిడిపిఓలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీలు ముందుగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే వారికి అవగాహన కల్పించే సమయంలో అందరికీ చేరే విధంగా వివిధ రకాల మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సిడిపిఓలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.

# కడప హోమ్‌గార్డుల ఆదర్శం...

### పదవీ విరమణ చేసిన హోంగార్డుకు 4 లక్షల సహాయం



హోమ్ గార్డ్ విజయరాజు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న కడప ఎస్పి అశోక్ కుమార్

**రాజంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని కడప జిల్లాలోని హోమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు అనారోగ్యం నుండి కోలుకునేందుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. 4,14,640 ఆర్థిక సాయం జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ చేతుల మీదుగా అందించి హోమ్ గార్డుల ఐకమత్యాన్ని చాటి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ప్రొద్దుటూరు పట్టణంలో కమ్యూనికేషన్ విభాగంలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల టి.విజయరాజు( హెచ్.జి 85) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు తోడుగా నిలిచేందుకు జిల్లాలోని హోమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా 4,14,640 సేకరించారు. ఈ ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ చేతుల మీదుగా రూ. 4,14,640 చెక్కును ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న టి.జయరాజు కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ పొందిన హోమ్ గార్డు విజయరాజు కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

## ఆడపిల్లని అబార్షన్ చేస్తే చర్యలు తప్పవు



**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

పీపీయూనిట్ జిల్లా ఆసుపత్రి నందు జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అబార్షన్‌లను ఆడిట్ చేస్తున్న ఉప జిల్లా వవైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.గీత మరియు గైనకాలజిస్ట్ డా.యశస్వినిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అవసరం లేకున్నా అబార్షన్‌లు చేయించుకుంటున్నారని ఇందుకు కారణం ఆడపిల్ల పుడుతుందని మొదటి లేదా 2వ కాన్పులో ఆడపిల్లలు పుట్టిన వారు ఈ అబార్షన్ చేయించుకకుంటున్నారని ఆడిట్ చేసి ఎక్కడ అబార్షన్‌లు చేయించుకుంటున్నారో విచారించి సంబంధించిన ప్రైవేటు ఆసుపత్రులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తల్లి ఒక సారి అబార్షన్ చేయించుకోవడం వలన మరలా గర్భం ధరించే అవకాశాలు తగ్గుతాయన్నారు. తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డ అయినా, మగబిడ్డ అయినా సమానమని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.హనీఫ్, డా.నజీర్, డా.జ్యోష్న, డా.అనూష, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలు ప్రగతికి మలుపు

**దువ్వూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రజలు డిజిటల్ లావాదేవీలు చేయడం వల్ల ప్రగతికి మలుపు అని అలాగే ఎప్పటికప్పుడు సమయం ఆదా అవుతుందని హెడ్స్ కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామం నందు హెల్త్ ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ రిజర్వ్ బ్యాంక్ సౌజన్యంలో డిజిటల్ లావాదేవీలు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలనే విషయంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు, పొదుపు సంఘాలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ పిల్లలకు, బంధువులకు డిజిటల్ ద్వారా చెల్లింపులు చేయడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. అలాగే సైబర్ నెరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే 1930 అన్న టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. బ్యాంకుల ద్వారా సామాజిక పథకాలు, ఇన్సూరెన్స్ వంటివి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, సుబ్బరాయుడు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.




## బీభత్సం సృష్టించిన లారీ..

- ఇద్దరు గొర్రెల కాపరులు, 15 గొర్రెలు మృతి
- మృతులది నంద్యాల జిల్లా - ఆచూకీ దొరకని లారీ

**జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



తాడిపత్రి బైపాస్ రోడ్డులో బుధవారం తెల్లవారుజామున లారీ బీభత్సం సృష్టించింది. కూలి కోసం వచ్చిన గొర్రెల కాపరులు భార్యలను, పిల్లలను అనాథలు చేసి పోయారు. వివరాల్లోకి వెళ్తే నంద్యాల జిల్లా రుద్రవరం మండలం నల్లాపల్లె గ్రామంలో ఉండే కృష్ణయ్యకు 200 గొర్రెల ఉన్నాయి. గత నెల నుంచి జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోట ఆంజనేయస్వామి ఆలయం వద్ద గొర్రెల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని గొర్రెలు మేపుకుంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి గండికోట నుంచి జమ్మలమడుగు-తాడిపత్రి బైపాస్ మీదుగా గొర్రెలను తీసుకొని కూలీలు తిరుగు ప్రయాణం చెందారు. బైపాస్ వద్దకు రాగానే గుర్తు తెలియని లారీ గొర్రెలను, కాపరులను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో గొర్రెలు 15 చనిపోయాయి. ఇద్దరు గొర్రెల కాపరుల కాళ్లపై లారీ వెళ్లడంతో కాళ్లు నుజ్జు అయ్యాయి. ఒకరు వరద వెంకటేష్(50) అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు రాజుపాలెం లక్ష్మీ నరసింహులు(35)ను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వచ్చి కర్నూలుకు సిఫార్సు చేశారు. నంద్యాల సమీపానికి వెళ్లే సరికి ఆయన మృతి చెందడంతో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. లక్ష్మీ నరసింహులుకు భార్య హరికుమారి, ఇద్దరు మగ పిల్లలు 12, 10 సంవత్సరాలు ఉన్నాయి. వరద వెంకటేష్‌కు పిల్లలు లేరని భార్య నాగమ్మ తెలిపింది. మృతుల భార్యలు, బంధువులు ఆసుపత్రి, పోలీసు స్టేషన్ వద్ద ఆర్తనాదాలు చేశారు. వారికి, వారి పిల్లలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సై రామకృష్ణ మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జగన్‌ను కలిసిన ఎంపి మేడా రఘునాథరెడ్డి

**రాజంపేట, సెప్టెంబర్10 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి కలిశారు. ఇటీవల రాజ్యసభలో జరిగిన పలు అంశాలకు సంబంధించి జగన్ తో చర్చించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డి తో కలిసి భేటీ అయ్యి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో పార్టీ విధానం నిర్ణయాలు , వ్యూహాలపై జగన్ చర్చించినట్లు తెలిసింది.








## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**బద్వేలు అర్బన్,సెప్టెంబరు 10 ,ప్రభాతవార్త :**

వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. బుధవారం బద్వేలు టౌన్ పరిధిలోని పలు రహదారులలో తమ పోలీసు సిబ్బందితో కలిసి కలయతిరుగుతూ వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డుపై అడ్డంగా నిలిపిన వాహనదారులకు వాహనాలకు సంబంధించిన రికార్డులు సరిగా లేనివారికి జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ మాడి శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పోలీసు నిబంధనలు పాటించాలన్నారు. బండికి సంబంధించిన రికార్డులు లేనప్పుడు పోలీసులు వేసిన ఛలానాలు చెల్లించాలని ఎప్పటికప్పుడు ఛలానాలు చెల్లించని వాహనదారులకు సూచనలు ఇచ్చి పాత బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి వాహనదారుడు వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని, అలాగే హెల్మెట్ తప్పని సరి అని తెలిపారు. వాహనాలు తోలేటపుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అతివేగం ప్రాణానికే ప్రమాదకరమవుతుందన్నారు. వాహనాలు తోలేటపుడు తమ కుటుంబ సభ్యులను మరియు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపడం వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని, వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలు తోలేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా గమ్యం చేరేలా ఉండాలని సూచించారు. మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అంతేగాక మైనర్‌లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. అలాగే ట్రాఫిక్ వద్ద సిగ్నల్ రూల్స్ పాటిస్తూ వాహనదారులు వాహనాలు నడపాలన్నారు. తోపుడు బండ్ల వారు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించలన్నారు. ముఖ్యంగా ఆటోవారు ప్యాసింజర్లను ఎక్కించుకునే సమయంలో నడి రోడ్డుపై నిలిపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు







## ఏఐటీయూసీలో చేరిన సిఐటియు కార్యకర్తలు

వేంపల్లి సెప్టెంబర్ 10: (ప్రభాత వార్త )



వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సీఐటీయూలో పనిచేసిన అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు వేంపల్లిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్ మంజుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ బాదుల్లా స్థానిక ప్రాజెక్టు యూనియన్ నాయకురాళ్ళు ప్రభావతి సరస్వతి శైలజ లక్ష్మిదేవి నాగేశ్వరి రమణమ్మ సమక్షంలో ఏఐటీయూసీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారుఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల పైన నిరంతరం పోరాడుతూ తమ హక్కులకోసంఉద్యమిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పైన నిరంతరం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి యూనియన్ లోకి చేరుతున్నారని తమ హక్కులకోసంఉద్యమిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో లేనిపోని యాప్లపైన, అధికారులు, రాజకీయ నాయకుల వేధింపుల పైన అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యమన్నారు. వంద సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నది ఏఐటీయూసీ అని కార్మిక హక్కుల సాధనే ధ్యేయంగా పని చేస్తుందని, కనీస వేతనాలు ఇవ్వాలని హక్కుల కోసం పోరాటాలు చేస్తూ మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతుందని, కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లు విభజించి ప్రభుత్వరంగ సంస్థలను గంపగుత్తగా అమ్ముతుందని ఆరోపించారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్సు పంపిణీ..

వేంపల్లి: సెప్టెంబర్ 10 (ప్రభాత వార్త):



వేంపల్లె ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో వేంపల్లెలోని తలిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతులు చదువుతున్న 310 మంది విద్యార్థినులకు దాతల సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేశామని అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను సన్మానించారు. అలాగే అవోపా అధ్యక్షులు సునీల్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగాంజనేయులు, అవోపా గౌరవాధ్యక్షులు పుల్లగూర గోవర్ధన్, ఉపాధ్యక్షులు రాయవరం ద్వారాకానాథ్, కార్యదర్శి నిచ్చెనమెట్ల కృష్ణకిషోర్, ఉప కార్యదర్శి కొప్పరపు శివ కిరణ్, కార్యవర్గ సభ్యులు పుల్లగూర అరవింద్, శ్రీరామ్ గౌతమ్ కుమార్, జూటూరు పెద్దరెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముర్రేవాండ్లపల్లెలో పొలం పిలుస్తోంది

కలికిరి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండలంలోని ముర్రేవాండ్లపల్లెలో బుధవారం కలికిరి మండలం వ్యవసాయాధికారిణి హేమలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హేమలత వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎరువుల వాడకంపై పంట పొలాలకకు యూరియా ఎలా వాడుకోవాలి, ఎంత మోతాదులో వాడితే అధిక లాభాలు వస్తాయనే వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు హాజరుకావడంతో కార్యక్రమం విజయవంతమైంది.

## గర్భవతులకు మధుమేహం, కామెర్లల పరీక్షలు



తొండూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమము డాక్టర్ అరిఫుల్లా ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గర్భవతులకు గర్భస్థ పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, కామెర్లు, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు, ప్రమాదకర స్థితిలో ఉన్న గర్భవతులు ఉన్నత ఆసుపత్రులకు రెఫెరల్ చేసారు. రక్త హీనత ఉన్న గర్భవతులకు ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు వేశారు. ఆరోగ్యకరమైన ప్రసవం కొరకు ఆరోగ్య విద్య అందించారు. అలాగే గర్భతులకు డాక్టర్ రేష్మ ఉచితంగా పండ్లను అందచేశారు. డాక్టర్ రేష్మా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు సాధారణ కాన్పులు చేస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రుల కాన్పులు ఉత్తమమని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ ఆరోగ్య అధికారినీ విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్ వైసర్ శశికళ, స్టాఫ్ నర్స్ అనూష, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, ఫార్మసిస్ట్ మోహన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త.

కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా అతని మనవరాలు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లెలో జరిగింది. బాధితులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణం లోని బి.కె పల్లెలో చిల్లర దుకాణం నిర్వహిస్తున్న బుడన్ సాబ్ కుమారుడు మస్తాన్(59), స్థానికంగా ఉన్న రేషన్ దుకాణానికి, మనవరాలు సమీహ కౌసర్ (09)తో కలసి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా, బైపాస్ రోడ్డు లోని చంద్ర కాలనీ వద్ద, అనంతపురం నుంచి తిరుపతి వైపు వెళుతున్న ఓ కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో మస్తాన్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి వెళ్లగా, మనవరాలు గాయపడింది. గమనించిన స్థానికులు బాధితులను స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగ వైద్యులు మస్తాన్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ గదికి తరలించారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ రాజారెడ్డి తెలిపారు. కాగా మృతునికి భార్య హబీబున్నీసా, ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు.

## తడి పొడి చెత్త సేకరణ పై పరిశీలన

నిమ్మనపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలం రెడ్డివారి పల్లి పంచాయతీకి చెందిన బాలే వారి పల్లిలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. మరియు బండ్లపై గ్రామానికి సంబంధించిన బండ్లపై కప్పాలు చెత్త సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది రెడ్డివారి పల్లి టూ గ్రామానికి వచ్చిన యూరియా ను రేపు డిస్ట్రిబ్యూషన్ కొరకు వచ్చిన స్టాక్ ను తనిఖీ చేయడం జరిగింది . మరియు ముష్టూరు గ్రామపంచాయతీకి చెందిన చల్లా వారి పల్లి స్వామి త్వ సర్వేని పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ బాబు డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్ మహమ్మద్ మరియు గాయత్రి అగ్రికల్చర్ అసిస్టెంట్ మధు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

బద్వేలు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రైవేట్ ఆస్పత్రుల వారు స్కానింగ్ సెంటర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సాయి డెంటల్ హాస్పిటల్ మరియు కృష్ణ డెంటల్ హాస్పిటల్ సందర్శించారు. హాస్పిటల్ యొక్క రిజిస్ట్రేషన్ డాక్టర్ల యొక్క క్వాలిఫికేషన్ మరియు పారా మెడికల్ స్టాఫ్ యొక్క క్వాలిఫికేషన్ అడిగి పరిశీలించారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్లో కచ్చితంగా రిజిస్టర్ చేసుకొని ప్రజలకు మంచి సర్వీసెస్ ఇవ్వాలని ఏదైనా హాస్పటల్ నందు పొరపాటు జరిగినట్లయితే తగిన సమయంలో తగిన చర్యలు తీసుకోబడునని ప్రవేట్ డాక్టర్లను హెచ్చరించారు. చేయడమైనది కావున బద్వేల్ పట్టణంలో ఉన్న టువంటి ప్రతి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ క్లినిక్స్ పరిశుభ్రంగా ఉంచుకొని బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్ పాటిస్తూ ఫైర్ ఎన్ఓసి అన్ని రికార్డ్స్ ,రిపోర్ట్స్ సక్రమంగా ఉంచుకోవలసినదిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, డెంటల్ హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరు ఆర్టీసీ డిపో మేనేజరుగా రోషన్



మేనేజర్ ఎస్ఎండి రోషన్ కు స్వాగతం పలుకుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

పీలేరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త;

పీలేరు ఆర్టీసీ డిపో మేనేజరుగా ఎస్ఎండి రోషన్ బాధ్యతలు చేపట్టారు. గూడూరు ఆర్టీసీ డిపో మెటీరియల్ విభాగం అసిస్టెంట్ మేనేజరుగా పనిచేస్తున్న రోషన్ ఉద్యోగోన్నతిపై పీలేరు ఇన్చార్జి డిపో మేనేజర్ గా బుధవారం విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్టీసీ ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తాను డిపో అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని అన్నారు. తన ప్రయత్నానికి అందరూ ప్రోత్సాహాన్ని అందిస్తూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ధనుంజయ, బస్ స్టేషన్ మేనేజర్ బాబు నాయక్, ఏడిసిలు ఎల్లయ్య, కెఎన్ రెడ్డి, సత్యం, శేఖర్, కెకె నాయుడు, పిఆర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈగలు... బాబోయ్ ఈగలు ఎలాతినాలి అన్నం

నిమ్మనపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామంలో పెట్టావాండ్లపల్లి సమీపాన ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని ఈగలతో భుజించలేకపోతున్నామని స్థానిక తహసిల్దార్ కు బుధవారం ఫిర్యాదు చేశారు. రెడ్డివారి పల్లి గ్రామం పిట్టావాండ్లపల్లికి చెందిన ఎంపీపీ స్కూల్ పక్కన ఒక వ్యాపారి కోళ్ల ఫారం ను నిర్మించాడు ఈ ఫారంలో వ్యర్థపదార్థాలు అధికంగా ఉండడం పారిశుధ్య నిర్వహణ చేపట్టకపోవడంతో ఈగలు, దోమలు, బల్లులు వంటివి భోజన సమయంలో అసౌకర్యాన్ని కల్పిస్తున్నాయని విద్యార్థులు భోజనాన్ని చేయలేకపోతున్నారని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని విద్యార్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రైతుల పక్షాన పోరాడితే బైండోవర్ కేసులా.

చిట్వేలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త;



దళారుల చేతుల్లో దగా అవుతున్న రైతుల పక్షాన నిలబడి గిట్టుబాటు ధర కోసం పోరాడినందుకు సిఐటియు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ పై ప్రభుత్వం బైండోవర్ కేసులను మోపడం ఎంతవరకు న్యాయమని జిల్లా కెవిపిఎస్ కన్వీనర్ పెంచలయ్య ధ్వజమెత్తారు. బుధవారం తాను మాట్లాడుతూ అప్పులు చేసి ఆరుగాలం శ్రమించి పంటను పండించిన బొప్పాయి రైతుకు జరుగుతున్న అన్యాయాన్ని శాంతియుతంగా పరిష్కరించమని అధికారులను అడగడం తప్పా..!! అని ప్రశ్నించారు. దళారుల చేతిలో మోసపోతున్న రైతును కాపాడే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని దుయ్యబట్టారు. రైతు లేకుంటే రాజ్యం లేదన్న సత్యాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. శాంతియుతంగా పోరాడే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఐక్యంగా పోరాడే రైతు సంఘాలను అణిచివేయాలని ప్రభుత్వం బైండోవర్ కేసులను బుకాయిస్తుందన్నారు. సిఐటియు నాయకులు చంద్రశేఖర్ పై మోపిన బైండోవర్ కేసును వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. లేకుంటే రైతు సంఘాలు, వామపక్షాలతో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కేసులో న్యాయం గెలుస్తుంది

పీలేరు , సెప్టెంబర్ 10 ప్రభాతవార్త;



రాజంపేట ఎంపీని కలిసిన హరీష్ రెడ్డి

అక్రమ మద్యం కేసులో న్యాయమే గెలుస్తుందని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి అన్నారు. మధ్యంతర బెయిల్ పై హైదరాబాద్ ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఎంపీని కలసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేకనే అక్రమ మద్యం కేసు బనాయించారని ఆరోపించారు. ఈ కేసు నుంచి ఎంపీ కడిగిన ముత్యంలా బయటపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, సుధీర్ రెడ్డి, చైతన్య రెడ్డి, నిరంజన్, శేఖర్ మల్లికార్జునరెడ్డి. చక్రపాణిరెడ్డి. పి. ద్వారకనాథరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుందర సమాజ నిర్మాణానికే ప్రవక్త బోధనలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



బుధవారం జమాఅతె ఇస్లామి హింద్ ,ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక భారత్ ఫంక్షన్ హాల్లో నేటి సమాజానికి అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) సందేశం అనే అంశంపై ఒక గొప్ప ఆధ్యాత్మిక బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు అయిన మోలన ఇందాదుల్లాహ్ హుసెని మాట్లాడుతూ ముహమ్మద్ ప్రవక్త మానవాళి హృదయ ప్రక్షాళన కొరకు ,ఈ పుడమి మీద శాంతి సామరస్యాలు ,మానవుల మధ్య సమానత్వాన్ని పెంపొందించేందుకు దైవం తరపున అవతరించిన చిట్ట చివరి పవక్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ కదిరి పట్టణ అధ్యక్షులు మోలాన అబ్దుల్ ఖాదిర్, జనిబ్ ఎన్ఎస్ మొహిద్దీన్ ,మోలన గౌస్ మొహిద్దీన్ నిజామి జమాఅత్ కడప జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ,పట్టణ అధ్యక్షులు వివిఎస్ షఫీవు ల్లాహ్, సభ్యులు హుసెన్ అహ్మద్ మరియు డీకే చదువుల బాబు, బ్రహ్మకూమా రి రాజయోగిని శివలక్ష్మి (బొల్లవరం సెంటర్ ఇన్ చార్జ్ ) తదితరులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు.

చిట్వేలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

మిథున్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ తన స్వగృహంలో కలిసినట్లు చిట్వేలి మండల వైసిపి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా మిథున్ రెడ్డి మరింత ఉన్నత స్థితికి చేరాలని తాను ఆకాంక్షించినట్లు ఎల్వి మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎల్వి సురేంద్రారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య నగర్ లో పట్టపగలే చోరీ

బద్వేలు , సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ లోనీ ఓ ఇంటిలో పట్టపగలే చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గుర్తించి తాళం పగలగొట్టి దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీలో సుమారు 12 తులాల బంగారం ఆభరణాలు పోయినట్లు బాధితులు తెలిపారు . సమాచారం అందుకున్న సిఐ లింగప్ప తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని సారీ తరిగిన తీరును పరిశీలించారు ఎందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎరువుల కేటాయింపులో సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

పులివెందుల , సెప్టెంబరు 10, ప్రభాత వార్త:



రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలి డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందుల ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ దేశంలో యూరియా నిల్వలు గత ఏడాది ఇదే సమయానికి 86.43 లక్ష/టన్నులు ఉండేవి 2024 సెప్టెంబర్ 1 నాటికి సుమారు 37.19 లక్ష/టన్నులు మాత్రమే ఉండడం గత సంవత్సరంతో పోలిస్తే 49.24 లక్షల టన్నులు కొరత ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికా రంలోకి వచ్చిన ఎన్డీఏ సర్కార్ వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప దేశరైతంగానికి చేసిందేమీ లేదు ఒక ప్రణాళిక ప్రకారం వ్యవసాయ రంగాన్ని పూర్తి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని కుట్రల నేపథ్యంలో పంట సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా లో అవరోధాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న కూటమినేతలు యూరియా కొరతపై రైతులను మభ్యపెడు తున్నారన్నారు. కావున యూరియా కొరకు తీర్చాలని ఎరువుల కేటాయింపులు రైతు సేవా కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చి అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష, విజయ్ కుమార్ ,షేక్ మస్తాన్, ముని రెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తసేకరణ పై అవగాహన

రామసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని మానే వారి పల్లె గ్రామపంచాయతీలో క్లాప్ మిత్రులతో బుధవారం ఎంపిడిఓ గపూర్ పంచాయతీ కార్యదర్శి, కార్మికులు తడి, పొడి చెత్తసేకరణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యతగా తడి, పొడిచెత్త విడి విడిగా కేటాయించి పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత బాధ్యత స్వీకరించన నాడే ఆరోగ్యవంత మైన సమాజంలో జీవించవచ్చున్నారు. ఈకార్యక్రమం లో ఎంపిడిఓ గపూర్, పంచాయతీ కార్యదర్శి కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

రామసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన వివిధ రకాల పనులపై ఉపాధిహామీ పథకం ప్రిసైడింగ్ అదికారి నందకుమార్ రెడ్డి బుదవారం సాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని ఉపాధి హామీ పనులపై నివేదిక అందించారు. గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది మార్చి చివరి వరకు జరిగిన పనులపై తనిఖీలు నిర్వహించారు. వీటిలో ఉపాధి హామీ పథకం కింద 6.92 కోట్లు, పంచాయతి రాజ్ కింద 2.71 కోట్ల పనులు జరిగినట్లు ఏ పి ఓలు మాధవి, గౌరిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పిడి శ్రీనివాసులు, ఎస్ టి ఎం లోకేశ్వర్ రెడ్డి, ఎస్ ఆర్పి వెంకయ్య, ఎంపిడివో గఫూర్, టి సి లు పాల్గొన్నారు.

## రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలి

దువ్వూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు తమ గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. బుధవారం ఉపాధి హామీపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ త్వరలో సామాజిక తనిఖీ బృందం వస్తుందని అప్పటిలోగా తమ రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పండ్ల తోటల ప్రోత్సాహకానికి ఉపాధి హామీ ద్వారా నిధులు కేటాయిస్తున్నారని వాటిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షలో ఈసీ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, గౌరవ డైరెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి పి.రమాదేవి, వై యస్. ఆర్ కడప జిల్లా వారు మిషన్ శక్తి స్కీం క్రింద మహిళా సాధికారత సంకల్ప్ పది రోజులపాటు నిర్వహించవలసిన ప్రోగ్రాంలో భాగంగా జిల్లా స్టాయిలో సిడిపివో లు, సూపర్వైజర్ లకు మిషన్ శక్తి పథకం యొక్క ప్రముఖ్యతను వన్ స్టాప్ సెంటర్ ద్వారా పబ్లిక్ మరియు ప్రైవేట్ భహిరంగా ప్రదేశాలల్లో మానసికశారీరక హింసకు గురైన మహిళలకు వైద్య సహాయం, మానసిక మద్దతు, న్యాయ సలహాలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి కల్పిస్తారని వివరించారు.



## ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు

రాజంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ఆటో స్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టారని కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 16న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ సికిందర్ పిలుపునిచ్చారు. బుధవారం కూటమి ప్రభుత్వ విధానాలతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆటో స్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు పడుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలిపారు. ఆటోలలో ప్రయాణికులు లేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, ప్రతి ఆటో డ్రైవర్కు 25000 ఆర్థిక సహాయం అందించాలని, ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎఫ్సీల కోసం రాయచోటి ఆర్డీఓ కార్యాలయాలకు వచ్చే ఆటో డ్రైవర్లకు అధికారులు ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు వర్కర్స్ ఫెడరే షన్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, రమణ, వెంకట ప్రసాద్ ,మనోహర్ ,గణేష్ ,చందు ,మనీ ,వెంకటాద్రి ,హరి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం




జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

ఏపీ హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ మండలి మరియు కడప జిల్లా హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐఈసీ హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం జమ్మలమడుగు ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరేష్, లెక్చరర్లు కృష్ణయ్య, గంగాధర్‌రెడ్డి, అశోక్, అరవింద్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, కవిత, శరత్, విద్యార్థులు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శోభ, భారతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శోభ మాట్లాడుతూ హెచ్ఐవీ మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వంలో రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. హెచ్ఐవీ, సుఖవ్యాధుల గురించి అలాగే సురక్షిత పద్ధతులు పాటించే పద్ధతులపై అవగాహన కల్పించి తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవీ పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. హెచ్ఐవీ ప్రసార మార్గాలు తెలుపుతూ హెచ్ఐవీ ఎలా వస్తుంది, ఎలా రాదు, హెచ్ఐవీ పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులకు ఏఆర్‌టీ మందులు ఎక్కడ దొరుకుతాయి, అలాగే ప్రతి ఒక్కరూ 1097 టోల్‌ఫ్రీకి కాల్‌చేసి హెచ్ఐవీపై సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులు చట్టం దృష్టిలో అందరూ సమానమని వారికి 2017 సవరణ చట్టం అండగా ఉంటుందని తెలిపారు. హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనలో హెచ్ఐవీ బాధితులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాయని హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వం అందించే సేవలను వాటి ప్రాధాన్యత గురించి తెలిపారు.

## కాలనీకి చట్టబద్ధత కల్పించాలని వినతి



బద్వేలు, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త):

భగత్ సింగ్ నగర్ కాలనీకి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బుధవారం సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఆర్డీవో చంద్రమోహన్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆ సంఘం జిల్లా లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్, జిల్లా కమిటి మెంబర్ జకరయ్యలు మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాలుగా ప్రభుత్వం ఎలాంటి మోలిక సదుపాయాలు కల్పించకపోయినా స్థిర నివాసం ఏర్పచుకుని ఉంటున్న పేదల కాలనీ అయిన భగత్ సింగ్ నగర్ కు చట్టబద్ధత కల్పించాలన్నారు. సర్వేనెంబరు 11,54,24లో దాదాపు 15 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్న స్థిరనివాసం ఏర్పరుచుకున్న పేదలను కాదని నే డు ఒరాజకీయ నాయకుడు కోర్టు ద్వారా తెచ్చుకున్న ఉత్తర్వులను అమలు చేసేందుకు అయుకారులు సిద్ధం కావడం తగద న్నారు. పేదలపట్ల చిత్తశుద్ధఇ ఉంటే రెవెన్యూ అధికారులు ఆ తీర్పుకు రిట్ పిటీషన్ వేసి పేదలకు హక్కు పత్రాలను ఇవ్వాలని లేకపోతే పేదలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కమిటి సభలు బాబు, రామరాజు, నారాయణ, చంద్రపాల్, విజయరావు, పాండు తదితరులు ఉన్నారు.

## టి బి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన అవసరం



మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త.

టి బి వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని చైతన్య జూనియర్ కళాశాల, వివేకానంద మునిసిపల్ హై స్కూల్ విద్యార్థులుకు టి.బి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి బి.ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి టిబి బాధితులను గుర్తించాలన్నారు. జ్వరం, దగ్గు లక్షణాలు కలిగిన వారికి పరీక్షలు నిర్వహించలన్నారు పాజిటివ్ గా తేలితే వారికి ఆరు నెలల పాటు ఉచిత చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకునేందుకు ప్రతినెల రోగి బ్యాంకుఖాతాలో రూ. 1000 జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులచే టి. బి. ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించి, ప్లకార్డ్స్ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, టి. బి. యూనిట్ సిబ్బంది శాంతి, సుశీల, వనజ, తరుణ్ ఏ. ఎన్. ఎమ్ సరిత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు వితరణ

రామసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలం ఎగువ హరిజనవాడకు చెందిన పాఠశాలలో పేద విద్యార్థులకు బుధవారం తూర్పు పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు హేమలత పలకలు వితరణ చేశారు. వీరితోపాటు పలువురికి పుస్తకాలు బట్టలు వంటివి తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. హెచ్ఎం హేమలతతో పాటు సిఆర్పి అనిత ప్రధానోపాధ్యాయురాలు కె హేమలత తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్ధవటం మండలంలోని మాధవరం,1 గ్రామంలో బుధవారం రాత్రి మహబూబ్ నగర్ ముస్లిం మైనారిటీ నాయకులు టిడిపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా డాక్టర్ వీరభద్రుడు నియమితులైన సందర్భంగా ఆయనకు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

సయ్యద్ మహమ్మద్ షరీఫ్, తండ్రి సయ్యద్ జిలానీ, డోర్ నెంబర్ 3/45, నియర్ ఓల్డ్ రైస్ మిల్, టీచర్స్ కాలనీ, లక్కిరెడ్డిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా, 516257 పాస్ పోర్ట్ నెంబర్: J2818855 నెంబర్ గల పాస్ పోర్ట్ పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు గాని పై అడ్రస్‌కు గాని తెలుపగలరు.

ఫోన్: 7799091517

## విదేశీ విద్యపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కేరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విదేశీ విద్యా అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్‌కు చెందిన ఎస్.విశాస్ డైరెక్టర్ విశ్వాకేరెడ్డి హాజరై విద్యార్థులకు విదేశీ విశ్వ విద్యాలయాల్లో ప్రవేశ విధానం, స్కాలర్‌షిప్, వీసా ప్రక్రియల గురించి పలు సూచనలు ఇచ్చారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి అంతర్జాతీయ స్థాయి విద్యను సులభంగా సాధించవచ్చునని పేర్కొన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడతూ గ్లోబల్ కేరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు కృషిని, ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్.భాస్కర్, కేరియర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కె.ఈశ్వర్‌రెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చరొట్టే, జీవన ఎరువులు వాడండి

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఖరీఫ్‌సీజన్‌లో వేసే పంటలకు యూరియా వాడకం వల్ల దుష్ఫలితాలు మెండుగా వస్తాయని ప్రత్యామ్నాయంగా పచ్చరొట్టే, జీవన ఎరువులు రైతులు వినియోగించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.రాధ, ఏఓ ఆర్.అజితలు తెలిపారు. బుధవారం కురబలకోట మండలం తెట్టు, తదితర రైతుసేవా కేంద్రాల్లోని రైతులకు అవగాహన సభలు నిర్వహించారు. ముదివేడు, నండిరెడ్డిగారిపల్లె, తెట్టు, కురబలకోట స్పెసల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి పచ్చరొట్టే, జీవన ఎరువులు వాడకం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడితే భూములు సారవంతం కోల్పోయి దిగుబడులు రావన్నారు. ఒక బ్యాగు యూరియాకు బదులు 500 ఎంఎల్ నానో యూరియా వాడితే 20, 30రోజులకు స్ప్రే చేయడం వల్ల నేల, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునన్నారు. జీవామృతం, ఘనామృతం గురించి రైతులకు వివరించారు. మండలంలోని అన్ని ఆర్ఎస్‌కెల్లో యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి, చంద్రకళ, అనిత,జగదీష్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## మానవత్వానికి మూలం - నైతిక విలువలే

తొండూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
స్థానిక తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ, పులివెందుల వారు నిర్వహించిన సమావేశంలో విద్యార్థులునైతిక విలువలు గూర్చి మానవత స్వచ్ఛంద సభ్యులైన చైర్మన్ డి.వి.కొండారెడ్డి, కన్వీ నర్ బి.వి.కృష్ణారెడ్డి, సెక్రటరీ ఎం.వి. శేషయ్య, సభ్యుడు పి.సోమశేఖర రెడ్డి మరియు శాస్వత సభ్యులు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి విపులంగా తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలు అయిన స్వనీత్, జయలక్ష్మి, హుమేరా లకు బహుమతి ప్రదానం ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా అందచేశారు. అదేవిధంగా వివిధ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం గావించిరి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రమణ, సతీప్రాజ్యలక్ష్మి, లక్ష్మీరంగమ్మ, జయ మేరీ, బాబ్జీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.



## ప్రకృతి వ్యవసాయం వలన మంచి ఆరోగ్యం



సుండుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండలంలోని ప్రకృతి వ్యవసాయరైతులు, సిబ్బంది పండించిన ఆకు కూరలు, కూరగాయలు మరియు చిరుధాన్యలుతో స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయవిధానంలో పంటలు పండించాలని, రసాయనిక పురుగుమందులు లేని ఆహార పదార్థాలు వాడటం వలన మన ఆరోగ్యం కాపాడు కొంటామని వివరించారు. అనంతరం పెద్దినేని కాల్వ, రాయవరం గ్రామాల్లోజరిగిన సమావేశంలలో, రాయచోటి డివిజన్ ఏడిఏ శ్రీలత మాట్లాడుతూ నేడు రైతులు విపరీతమైన యూరియా వాడకం పొలాలు యందు చేయడం వలన, పంటలు సరిగా రాక నష్టపోవడం జరుగుతుందని, కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానంలో నవ ధాన్యలు ఇరవైనుండి ముప్పై రకాలు భూమి లో వేయడం. వలన భూమి సారవంతం అవుతుందని, అలాగే భూమిగుల్ల బారి వానపాములు అభివృద్ధి చెందుతాయని వివరించారు. పిమ్మట మండలప్రత్యేక అధికారి సురేష్ కుమార్ వివరిస్తూ మన పూర్వికులు పొలం చుట్టూ ఉన్నా వేప, కానుగ, జిల్లేడు ఆకులు ను పొలం లో వేసి కలియ దున్నీ వ్యవసాయం చేసేవారని, అప్పట్లో వారికి ఎటువంటి జబ్బులు రాలేదని, ఆయాస్సు కూడా పెరిగేదని, కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయవిధానం అవలంభించాలని తెలిపారు. ఇందులో మండలవ్యవసాయఅధికారి మహబూబ్ బాషా, పి. ఆంజనేయులు, సిఆర్ పి ఆంజనేయులు, ఐసీఆర్పీ లు రామచంద్ర, శివరాం ప్రసాద్, వీర నాగయ్య ఆత్మ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికం

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఉద్యమ కారులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమంటూ సిపిఐ నాయకులు తెలిపారు. సిపిఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, కార్యవర్గసభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శులు మురళీలు మాట్లాడుతూ రైతు పంటలకు ఎరువులు అందుబాటులో లేవని రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ నాయకులు ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి నోటీసులు అందచేశారని తెలిపారు. పోలీసుల సమక్షంలో శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తే కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. యూరియా రైతులకు అందుబాటులో లేదని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలిపితే అన్నమయ్య జిల్లాలో మాత్రం కమ్యూనిస్టులపైన కేసులు నమోదు కావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల, దేవా, రెడ్డి, ముభారక్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు

మైదుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:
మండలంలోని నంద్యాలం పేట రైతు సేవా కేంద్రం పరిధిలోని శ్రీరామ్ నగర్ మరియు కొత్తపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ఉల్లి, పసుపు, వరి, మొదలైన పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఈ.బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేయించుకోవాలన్నారు. దీనిద్వారా వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు పొందాలి అంటే పంట నమోదు ప్రామాణికం కావున ప్రతి ఒక్కరు పంట నమోదు చేయించుకోవాలి. యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రామ్ నందు యూరియాను సిఫారసు చేసిన మోతాదులో ఎకరానికి 70 కిలోల చొప్పున మాత్రమే మూడు దఫాలుగా వాడాలని, యూరియా కొరత లేదని తెలియజేశారు.అవసరానికి మించి వాడితే చీడపీడల ఉధృతి ఎక్కువ అవుతుందని, నేల స్వభావం మారిపోతుందని తెలియజేశారు. ఐ.ఎఫ్.ఎఫ్.సి.ఓ.కంపెనీ వారు నానో యూరియాను అర లీటరు ఒక ఎకరా వరి పొలంలో పిచికారి చేసుకోవడానికి సరిపోతుందని తెలియజేశారు. రైతులు యూరియా చల్లే బదులు కనీసం ఒకసారి లిక్విడ్ వాడితే యూరియా వాడకాన్ని తగ్గించవచ్చు అంతేకాకుండా ప్రతి రైతు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు, రసీదు తీసుకొని భద్ర పరచు కోవాలన్నారు. అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ డబ్బులు పడని రైతులు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది ని సంప్రదించి ఆధార్ నెంబర్ తెలిపి పోర్టల్ లో స్టేటస్ చూసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు రాబోయే రోజుల్లో సహజ సిద్ధ పద్దతుల ద్వారా పంటలు సాగు చేసి పండిస్తే వాటికి మంచి డిమాండు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.మధుసూదన్ రెడ్డి, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం

లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
ప్రభుత్వ వైద్య సేవలు గ్రామీణ ప్రాంతంలోనే పేదలకు అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన జ్వరాలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే గ్రామాలలో ప్రతి ఇంటిలో విష జ్వరాలతో బాధ పడుతూ ప్రవేట్ ఆసుపత్రుల చుట్టూ ఆర్ఎంపి వైద్యుల చుట్టూ తిరుగుతూ వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వచ్చిన జ్వరం ఏంటని నిర్ధారించడానికి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వైద్య సిబ్బంది ఎవరూ రాకపోవడంతో జ్వరాన పడిన బాధితులు ప్రైవేట్ ల్యాబ్ ఆశ్రయిస్తున్నారు, దీని అదునుగా భావించిన వివిధ రకాల టెస్టుల పేరుతో పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. పర్యేక్షించాల్సిన జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా వైద్యాధికారి ఎక్కడ కూడా తనిఖీలు చేయకుండా,నెల నెల వారి వాహనాలకు రావలసిన బకాయిలు మాత్రం తీసుకుంటూ ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన జిల్లా స్థాయి అధికారులు మరియు గ్రామీణ ప్రాంత అధికారులపై జిల్లా కలెక్టర్ గారి స్పందించి చర్యలు తీసుకొని ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందుబాటుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ లక్కిరెడ్డి పల్లి మండల కార్యదర్శి కె ఓబులేసు , సహాయ కార్యదర్శి వీరాంజనేయులు , మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు

## ప్రకృతి సేద్యమే మానవాళికి జీవనాడి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ః
భవిష్యత్తులో మానవ మనుగడకు ఆరోగ్యంతో పాటు ఆదాయం కోసం ప్రకృతి వ్యవసాయ పంటలే జీవనాడిగా నిలుస్తాయని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వరసతోపు, గుండ్లపల్లి పంచాయతీలలో ఏవో రమణ కుమార్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి తక్కువ ఖర్చుతో నానో యూరియా ఉపయోగించాలన్నారు. ప్రతి రైతు సేంద్రియ ఎరువులు ఉత్పత్తి చేసుకొని పంటలు పండించి పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి రైతు ఆర్గానిక్ వైపు అడుగులు వేయాలన్నారు. అనంతరం ఐసిఆర్పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకృతి సేద్యంలో జీవన ఎరువులు, జీవామృతంతో వేసిన వరి, ఆకుకూర పంటలను పరిశీలించి ఇదే స్ఫూర్తితో మండలంలోని రైతులు ఆర్గానిక్ వ్యవసాయం వైపు మళ్ళించాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో థామస్ రాజా, ఏఈఓలు సురేష్, సుప్రియ, రెడ్డిశేఖర్, ఐసిఆర్పి ఇన్చార్జి రాజు, సుగుణమ్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాలపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
కడప జిల్లా ఆర్‌సిఎం దయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణకు ఆదేశం చాలన్నారు. బుధవారం నగరంలో పిడియస్‌యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంకన్న, సుబ్బరాయుడు, జయవర్ధన్‌లు మాట్లాడుతూ.. 2023 24 విద్యాసంస్థలో ఆర్ సిఎం దయా సిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజ రీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా అర్జిస్తున్నారన్న విషయం పై అనేకసార్లు విద్యార్థి, యువజన, ప్రజా రాజకీయ కుల సంఘాల ఆధ్వర్యం లో జాయింట్ కలెక్టర్ ఆర్జెడి, డిఇఓ,ట్రెజరీ అధికారులకు విన్నవించిన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారన్నారు. కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధితులను సస్పెండ్ చేసి వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్‌యు జిల్లా కన్వీనర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
ఎస్సి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను విడుదల చెయ్యాలని కోరుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి,యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) రవీంద్రనాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.2025, 26 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకింగ్ సబ్సిడీ రుణాలను విడుదల చేయాలని, ఈ రుణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 10 తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి, దళిత, నిరుద్యోగ యువతీ, యువకులు బ్యాంకింగ్ లింకుడ్ సబ్సిడీ రుణాల కోసం సుమారు 6 వేల మంది ఆన్లైన్లో అప్లై చేసుకోవడం జరిగిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా నోటిఫికేషన్ ప్రకటనకు మాత్రమే పరిమితమయ్యాయి, సబ్సిడీ రుణాలు మంజూరును గాలికి వదిలేసింది.కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ లో అప్లై చేసుకున్న దంఖాస్తు లబ్ధిదారులను పరిశీలించి వెంటనే అర్హుల జాబితాను విడుదల చేసి, నిరుద్యోగ, యువతీ యువకులకు న్యాయం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తా.

తంబళ్లపల్లె సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ః
మండలంలోని సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠినంగా వ్యవహరిస్తానని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఘాటుగా హెచ్చరించారు. బుధవారం ఆయన గుండ్లపల్లి సచివాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించి పారిశుధ్యం లో భాగంగా చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, వీధిలైట్లు తదితర అంశాలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ పారిశుధ్యం పై దృష్టితో పాటు దోమల నివారణకు చర్యలు, ప్రతి అభివృద్ధి పథకాన్ని ప్రజలకు చేరవేయడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సకాలంలో విధులకు హాజరై మానవతా దృక్పథంతో పనిచేయాలని హితబోధ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో థామస్ రాజా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోవోల్టేజి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
రాయలసీమ పరిధిలో విద్యుత్ లో వోల్టేజీ సమస్యలు అధికమించడం కోసం తగినన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ట్రాన్స్కో అండ్ ఎం డైరెక్టర్ కె. గురవయ్య తెలిపారు. బుధవారం పీలేరు ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలిసిన మీడియాతో ఆయన మాట్లాడుతూ తన పరిధిలోని తొమ్మిది జిల్లాల్లోనూ కొత్తగా 50 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఇవే కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి అదనంగా మరో 28 విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణాల అవసరాన్ని గుర్తించి వాటి మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఒక్కొక్క విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.4 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందన్నారు. రైతులు వ్యవసాయ సర్వీసుల కోసం వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం త్వరితగతిన రైతులకు సర్వీసులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇండ్లు, స్టార్టర్లు, మోటర్లు, పరిశ్రమలు, ఇతర విద్యుత్ వినియోగ ప్రదేశాల్లో విధిగా యర్థింగ్ పద్ధతిని అనుసరిస్తే విద్యుత్ ప్రమాదాల నివారణకు చెక్ పెట్టవచ్చని అన్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లు, వస్తువులు, పరికరాలు వినియోగించాలని, ఈ విషయంలో వినియోగదారులు తమ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. విద్యుత్ చోర్యానికి ఎవరూ పాల్పడ వద్దని, సకాలంలో విద్యుత్ చార్జీలు చెల్లించి విద్యుత్ శాఖ అభివృద్ధికి వినియోగదారులు తమ సహకారాన్ని అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో రాయిచోటి ట్రాన్స్కో ఎస్ఈ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, పీలేరు ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డి, ఎం అండ్ పి సీఎం విజయభాస్కర్, పీలేరు డివిజన్ పరిధిలోని ఏడిఈలు జి. అమీర్ బాష, ఎం.శివయ్య, జ్ఞానేశ్వర్, లక్ష్మీపతి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బ్రహ్మయ్యఆచారి, డివిజన్ పరిధిలోని ఏఈలు పాల్గొన్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి

కె.వి పల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
మండలంలోని మహల్ రాజుపల్లి, తిమ్మాపురం గ్రామ సచివాలయం ఆర్.బి.కె వ్యవసాయ కేంద్రం నందు మదనమోహన్ రెడ్డిగా తిమ్మాపురం సర్పంచ్, రెడ్డప్ప మాజీ సర్పంచ్ రెడ్డప్ప, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా తహసిల్దార్ నరేంద్ర, మండల్ వ్యవసాయాధికారి.మాదవి ఏ ఈ ఓ అనిత సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ మహేష్ పంచాయతీ కార్యదర్శి వసంత, అగ్రికల్చర్ అసిస్టెంట్ రమణమ్మ మహిళా పోలీస్ మంగ వెల్ఫేర్ అసిస్టెంట్, మొదలైన అధికారులు యూరియా వాడకం పై ఏర్పడే సమస్యలు, రైతులకు తెలియ జేశారు. మహల్ రాజుపల్లి, తిమ్మాపురం రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసిల్దార్ నరేంద్ర

## మెగా జాబ్ మేళా విజయవంతం

రామాపురం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
మండలంలోనిశివ నర్సింగ్ కళాశాల నందు బుధవారం ఏపి స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ భాస్కర్ హాజరైన అభ్యర్థులతో మాట్లాడుతూ అందరూ కంపెనీ ఇంటర్వ్యూ లకు హాజరై అందరూ వారి వారి విజ్ఞతకు సంబంధించి ఉద్యోగాలు సాధించాలని తెలిపారు.ఈ జాబ్ మేళాకు దాదాపు 300 పైగా అభ్యర్థులు హాజరై, రిజిస్ట్రేషన్ చేయించికున్నారు. 108 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలకు పైగా రావడం జరిగింది. ఈ జాబ్ మేళాలో దాదాపు 300 పైగా అభ్యర్థులు పాల్గొనగ, ఉద్యోగాలు సాధించిన 108 అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ భాస్కర్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి నాగార్జున, రినివీ హెచ్. దొణప్ప మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఫొటోగ్రాఫర్స్ పట్టణ అధ్యక్షుడుగా మధు



మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మదనపల్లె ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మధును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. బుధవారం సిఎస్ఐ జిఎస్ఎం పంక్షన్‌హాలులో పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా మధును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధు మాట్లాడుతూ మదనపల్లెలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు ఆయనను అభినందించారు.

## దుష్ప్రచారాలు మానండి



పెద్దమండెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసిపి పార్టీ శ్రేణులు చేస్తున్న రైతు పోరుబాట పేరుతో చేపట్టినదు ష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బీటెక్ సుమన్ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కానీ యూరియా కొరత లేదని ఏ రైతు కూడా చెప్పలేదని ఎక్కడ కూడా రైతులు నిరసన తెలియజేయలేదని అన్నారు ప్రభుత్వం రైతులకు ఎప్పటికప్పుడు ముందు చూపుతో ఎలాంటి ఎరువులు కొరత లేకుండా రాష్ట్రంలోని మండలాలకు యూరియాను చేర్చిందన్నారు ప్రతి రైతు కూడా యూరియాను సక్రమంగా వినియోగించుకుంటూ ఉన్నారన్నారు. వైసిపి కాంగ్రెస్ నాయకులు ఫేక్ ప్రచారాలను ఇప్పటికైనా ఆపాలని లేకుంటే ప్రజల్లో మీ స్థాయి అట్టడుగు స్థానానికి దిగజారుతుందని అన్నారు. మీరు పట్టిన పోరుబాట నిరసన చేపట్టడానికి కార్యకర్తలు లేక తుస్సు మన్నదని అన్నారు. ఇప్పటికైనా ఫేక్ ప్రచారాలు మాని నిజాయితీగా వ్యవహరించాలని హితోపలికారు.

## నోటీసులు జారీ చేస్తాం : ఎంపీడీవో



సిద్దవటం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
ప్రజలకు ప్రభుత్వ సేవలను అతి త్వరగా సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు అయిన గ్రామ సచివాలయాలు సిబ్బంది లేక బోసిపోయాయి. వివిధ రకాల పనులపై వచ్చిన ప్రజలు వెనిదిరిగారు.సిద్దవటం మండలం మాధవరం1 పంచాయతీలోని సచివాలయం1,2 లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బుధవారం ఉదయం 10:40 గంటలు కావస్తున్నా అరకొర సిబ్బంది తప్ప మిగతా సిబ్బంది విధులకు దుమ్మా కొట్టారు.మాధవరం1 సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉండగా ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. డిజిటల్ అసిస్టెంట్ వెంకటేష్, మహిళా పోలీసు సుజాత,వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ మాత్రమే హాజరు కాగా మిగతా ఎనిమిది మంది విధులకు గైహాజరయ్యారు.సచివాలయం 2 లో ఎనిమిది మంది సిబ్బంది ఉండగా వెల్ఫేర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, మహిళా పోలీస్ ప్రసన్న,ఏఎన్ఎం రాజేశ్వరిలు మాత్రమే హాజరయ్యారు. సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్, అటెండెన్స్ రికార్డులలో సంతకాల నమోదు చేసి ఫీల్డ్ వర్క్ కు వెళితే ప్రతి ఉద్యోగి మూమెంటరీ రికార్డులలో నమోదు చేసి వెళ్ళాలి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే సచివాలయ ఉద్యోగులు తరచూ విధులకు దుమ్మా కొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సచివాలయ పరిపాలనపై పరివేక్షణలు నిర్వహించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై మండల ఎంపీడీవో ఫణి రాజకుమారిని వివరణ కోరగా విధులకు గైహాజరైన సిబ్బందికి రికార్డులు,బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

సిద్దవటం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
మండలంలోని పొన్నవోలు మరియు జ్యోతి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి.వెంకటసుబ్బయ్య పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మండలంలో ప్రధానంగా వరి ఎక్కువగా సాగు చేస్తున్నారు కాబట్టి నత్రజని ఎరువులు విచ్చలవిడిగా వాడరాదు. ఒక ఎకరానికి 90 కేజీల నత్రజని పంట కాలానికి సరిపోతాదని రైతులకు తెలియజేశారు. నత్రజని ఎక్కువ మోతాదులో వాడడం వలన వరి పొలంలో గాని ఏ పంటలకైనా చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని దాని వలన ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని రైతులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి మరియు వ్యవసాయ విస్తరణాధికారి వై ప్రభాకర్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది హసీనా మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



## ధర్నా విజయవంతం చేయండి

పీలేరు సెప్టెంబర్ పది ప్రభాతవార్త :
ఆటో కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద గల ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికులతో మాట్లాడుతూ స్త్రీశక్తిపథకంతో ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయినట్లు తెలిపారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ చేపట్టనున్న ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ వసీమ్, ముబారక్, రమణ, శ్రీనారెడ్డి, రాయుడు. బాలాజి, సయ్యద్ బాషా. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## 10 లీటర్ల నాటు సారా పట్టివేత

నిమ్మనపల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
నిమ్మనపల్లె మండలం ముస్తూరు గ్రామ పరిధిలో నాటు సారా తయారీ, విక్రయం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో నిమ్మనపల్లి పోలీసులు పాల్గొన్నారు

# వైద్య శిబిరాన్ని పరిశీలించినన డిఎంహెచ్ఓ డా.నాగరాజు

ముద్దనూరు. సెప్టెంబర్ 10. ప్రభాతవార్త:
మండల పరిధిలోని కోడిగాండ్ల పల్లె గ్రామంలో స్థానిక వైద్యాధికారులు నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా మలేరియా అధికారిని మనోరమ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రబలిన విష జ్వరాల బారిన పడి చికిత్స అనంతరం కోలుకున్న వారిని సందర్శించి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం శెట్టివారిపల్లె గ్రామంలో పర్యటించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఖాజా మొహిద్దీన్, రాఘవ, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, శంకర రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు రామారావు, జయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు కౌన్సిల్ సమావేశం ముగిసింది



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పురపాలక సంఘం సమావేశం మంగళవారం సాయంత్రం మొదలై ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నానికి ముగిసింది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మున్సిపల్ అధికారులు అజెండాలో పొందుపరచిన 12 అంశాలలో 11 అంశాలను పాలకమండలి ఆమోదం తెలుపగా ఒక అంశాన్ని రద్దు చేసింది. గత నెలలో జరుగాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం సాయంత్రం 3:30 గంటలకు అత్యవసర సమావేశంగా మారిన విషయం, మున్సిపల్ సమావేశం నిర్వహణ విషయంలో మున్సిపల్ చైర్మన్ ఫోన్ కు సమాధానమివ్వని కమిషనర్ చైర్మన్ ను కించపరిచారని అవమానించారని నినాదాలు చేస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టడం, కమిషనర్ క్షమాపణ చెప్పేది లేదని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి కౌన్సిలర్లు తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి కౌన్సిలర్లు కమిషనర్ ను తమ వెంట తీసుకొని సభ నుంచి బాయ్ కాట్ చేయడంతో కమిషనర్ రవిచంద్ర రెడ్డి ఎమ్మెల్యే తో వెళ్లడం నిబంధనలకు విరుద్ధమని, కమిషనర్ కౌన్సిల్ సమావేశం నిర్వహించే వరకు కౌన్సిల్ హాల్ లోనే బస చేస్తామని వైసీపీ కౌన్సిలర్లు రాత్రి మొత్తం కౌన్సిల్ హాల్ లోనే బస చేసిన సంగతి తెలిసిందే. కాగా బుధవారం నాటకీయ పరిణామాల మధ్య సీనియర్ కౌన్సిలర్ల దౌత్యంతో మున్సిపల్ కమిషనర్ సమావేశానికి హాజరయ్యేందుకు ఒప్పుకున్నారు ఎట్టకేలకు మధ్యాహ్నం 1:45 నిమిషాల ప్రాంతంలో తిరిగి మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. కాగా అజెండా లోని 12 అంశాలలో ఎగ్జిబిషన్ ను పలు షరతులు చేర్చి, 4వ అంశమైన 2వ వార్డు లోని బరియల్ గ్రౌండ్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు అంశం రద్దు చేయడం మినహా మిగిలిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 9వ అంశమైన ఎగ్జిబిషన్ నిర్వహణ విషయంలో ఎంట్రీ టికెట్ ..35/ లకు పెంచాలని, గత గుత్తేదారుల తరహాలో ఎగ్గొట్టకుండా నూతన గుత్తేదారు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన చిన్న పొరపాటు కు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి సంజాయిషీ తెలపకపోగా సభ నుంచి బయటికి వెళ్లిపోవడం చట్ట విరుద్ధమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సభ సాంప్రదాయ బద్దంగా జరపాలని వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సి ఎస్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ మంగళవారం కమిషనర్ పై తాను మాట్లాడిన రుబాబు అనే పదానికి ముస్లిం సమాజంలో ఉండే అర్థాన్ని ఆయన వివరించారు. రుబాబు అంటే అది ఒక సంగీతానికి సూచించే పదమని దానివల్ల కమిషనర్ను కించపరచడం కాదని ఆయన చెప్పుకొచ్చారు. అనంతరం 13వ వార్డ్ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ గతంలో పలువురు ఎగ్జిబిషన్ గుత్తేదారులు కొంత మొత్తాన్ని మున్సిపాలిటీకి జమ చేయలేదని, ఇకపై అలా కాకుండా పూర్తి మొత్తం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు పాల్గొనకపోవడం విశేషం.

## తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు



**పెనగలూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఎవరైనా ప్రభుత్వంపై బురద జల్లాలని యూరియా పై తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పెనగలూరు తాసిల్దారు అమరేశ్వరి ఎంపీడీవో విజయ రావు హెచ్చరించారు. బుధవారం నారాయణ నెల్లూరైతులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఏవైనా పత్రికలలోగాని సోషల్ మీడియాలో గాని తప్పుడు ప్రచారాలు కథనాలుచేస్తే అలంటి వారి పైన కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఎవరైనా ఆర్బికేలో యూరియా కొనుగోలు చేసి లాభం వస్తుందని బ్లాక్ మార్కెట్కు అమ్ముకుంటే వారి పైన కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యూరియా అధికంగా వాడటం వలన రైతులకు కలిగే నష్టాలను గురించి వివరించారు. ఒక రైతుకు హెక్టార్కు ఒక బస్తా మాత్రమే యూరియా ఇవ్వబడుతుందన్నారు అంతకంటే ఎక్కువ కావలసిన రైతులకు ఎంత భూమి ఉన్నా అదనంగా ఒక బస్తా మాత్రమే ఇవ్వబడుతుందన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ, రైతు సేవ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అవసరం మేరకే యూరియాను వినియోగించాలి




**చాపాడు. సెప్టెంబర్ 10. ప్రభాతవార్త:**

రైతుల అవసరం మేరకే యూరియాను వినియోగించాలని మోతాదుకు మించి వాడితే అన్ని విధాలుగా హానికరమని జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అల్లాడుపల్లె, కేతవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ఎకరాకు 70 కేజీలు మించి యూరియా వాడకూడదన్నారు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడితే ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు. మండలానికి 850 మెట్రిక్ టన్నుల యూరియాను రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా సాగుచేసిన వరి పంట పరిస్థితులపై స్థానిక వ్యవసాయ శాఖ అధికారులనువివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత, ఆయా గ్రామాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో పాటు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం, ప్రజలే నా వెన్నుదన్ను

**రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి**

**వాల్మీకిపురం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త;**

కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షపూరితంగా మోపిన అక్రమ కేసుల్లో అరెస్టయిన రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరైన సందర్భంగా, హైదరాబాద్లోని ఆయన స్వగృహంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మాజీ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, గండబోయినపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డి కలిసి మిథున్ రెడ్డి గారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాను ప్రజల పక్షాన బలంగా నిలుస్తున్నందుకే కుట్రపూర్వకంగా కేసులు మోపిందని పేర్కొన్నారు. ప్రజలే నా బలం, ప్రజలే నా వెన్నుదన్ను. రాజంపేట ప్రజలు నాపై ఉంచిన విశ్వాసం నన్ను మరింత బలపరుస్తోంది. కోర్టు విధించిన షరతులను గౌరవిస్తూ, ప్రజాస్వామ్యం కోసం ఎప్పటికీ పోరాడుతాను" అని అన్నారు. తాను నిర్దోషి అని, ప్రజల తీర్పే నిజమైన తీర్పని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి అడ్డంకులు రాజకీయాల్లో సహజం. కానీ నిజాయితీగా పనిచేసే నాయకుడిని ప్రజలు ఎప్పటికీ వదిలిపెట్టరు. త్వరలోనే ఆయన నిర్దోషిత్వం నిరూపితమవుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచింది. మిథున్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి యాత్ర నిరంతరం కొనసాగుతుంది" అని అన్నారు. ఈ భేటీ సందర్భంగా అందరూ మిథున్ రెడ్డి కి ధైర్యం చెబుతూ, న్యాయం ఆయన పక్షానే నిలుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.



ఎంపీ వెంకట మిథున్ రెడ్డిని కలిసిన హరీష్ రెడ్డి

## యూరియా పంపిణీని ఆకస్మిక తనిఖీ



**రామసముద్రం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

బుధవారం ఉదయం రామసముద్రం మండలం మినికి గ్రామంలో యూరియా నిల్వలు మరియు రైతులకు యూరియా పంపిణీని మదనపల్లె సబ్ కలెక్టర్ కళ్యాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు పండించే ప్రతి ఎకరాకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారికి ఇతర సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా సబ్ కలెక్టర్ కళ్యాణి, తాహిసీల్దార్ మహ్మద్ అజారుదీన్, ఆర్ ఐ వసీం, వ్యవసాయఅధికారి జాఫర్, రెవిన్యూ సిబ్బంది రెహ్మాన్, జగదీష్, రాంమోహన్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలపై సర్వే చేయిస్తాం

**ఇరిగేషన్‌శాఖ ఈఈ సురేష్‌బాబు**

**మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**



చెరువుల ఆక్రమణలకు గురైనట్లు బివైఎస్ నాయకులు ఫిర్యాదులు చేశారని దీనిపై రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయిస్తామంటూ ఇరిగేషన్‌శాఖ ఈఈ సురేష్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని కోమిటివానిచెరువు, తట్టివారిపల్లె చెరువు, అమ్మచెరువులు ఆక్రమణలు గురైనట్లు ఫిర్యాదులు చేశారన్నారు. వీటిపైన రెవెన్యూ అధికారుల ద్వారా సమగ్ర సర్వే చేసి ఆక్రమణల తొలగింపుకు పటిష్ట చర్యలు తీసుకొంటామన్నారు. చెరువులు ఎవరూ ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. చెరువుల పరిరక్షణకు జలవనరులశాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. త్వరలోనే మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని చెరవులన్నింటికి హంద్రీ-నీవా కాలువ ద్వారా క్రిష్ణాజలాలను నింపడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా జలాల ద్వారా ప్రజలకు తాగు, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటుందన్నారు. అదే విధంగా చెరువుకట్టల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి



**బద్వేల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

స్థానిక మైదుకూరు రోడ్డులో ఉన్న డాక్టర్ శ్రీను హాస్పిటల్ నందు దివ్యాంగుల పోరాట సమితి నాయకులుతో సమావేశం గావించడమైనది. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప సేవ అన్నారు. ఈ శిబిరంలో దివ్యాంగుల అందరూ పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ శ్రీను హాస్పిటల్ నందు డాక్టర్ డి. ఇంద్ర నీలామణి మరియు డాక్టర్ డి. భరణి శ్రీ హంసిని డాక్టర్లతో దివ్యాంగులకు ఎముకల సాంద్రత, షుగర్ మరియు బిపి వైద్య పరీక్షలు చేయడం తో పాటు క్యాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తామని అన్నారు. బద్వేల్ మైదుకూరు రోడ్డు పోలేరమ్మ గుడి ఎదురుగా ఉన్న డాక్టర్ శీను హాస్పిటల్ నందు 12/09/2025 వ తేది శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల గంటల వరకు దివ్యాంగుల ఉచిత వైద్య శిబిరమును ఉంటుందని దీనిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం ఆ సంఘం నాయకులు చింతకుంట రఫీ, గంగనపల్లి మురళి, ప్రసాదు, మోలాలి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయంలో వాలంటీర్ల కీలక పాత్ర



వాలంటీర్లతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మైసూరా రెడ్డి తదితరు

**పులివెందుల, సెప్టెంబరు 10, ప్రభాత వార్త:**

అనంతపురంలో జరిగినటు వంటి సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం నుండి కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ఆధ్వర్యంలో 80 మంది వాలంటీర్ల తరలి వెళ్లారు. సభ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కేటాయించినటువంటి గ్యాలరీలలో కూటమి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తూ సభను విజయవంతం చేయడంలో మైసురా ఆధ్వర్యంలో వెళ్ళిన వాలంటీర్లు కీలక పాత్ర వహించారు. వాలంటీర్ల అందిన సేవలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందిం చారు . ఈ కార్యక్రమంలో ముఖ్యంగావెంకటేశ్వర రెడ్డి మహేష్ రమేష్ నరసింహారెడ్డి రవి రెడ్డి తో సహా 80 మంది తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగావాలంటీర్లుగా రావడం చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ మారుపేరు కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పనిచేయడానికి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త లు వాలంటీర్లు గా వచ్చినటువంటి పార్లమెంట్ కార్యదర్శు బొజ్జ మైసూరా రెడ్డి రెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాతృ, శిశు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 10 , ప్రభాత వార్త**

మాతృ, శిశు సంరక్షణ చేయడము ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిబాబు పేర్కొన్నారు. బద్వేల్ మండలం తొట్టి గారిపల్లి లో మాతా శిశు సంరక్షణ కార్యక్రమం, మరియు అన్ని జాతీయ కార్యక్రమం పైన డాక్టర్ రవిబాబు అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప వారు పాల్గొని రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని మరియు బాలింతలను చిన్న పిల్లలను రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ లో నమోదు చేసి నూటికి నూరు శాతం జరిగేటట్టు చూసుకొని సర్వీసెస్ అన్ని కూడా నూటికి నూరు శాతం జరగవలెనని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. , వ్యాధి నిరోధక టీకాలు వేసిన వెంటనే వీవెన్ పోర్టల్ లో ఎంటర్ చేయాలి, అదేవిధంగా ఆస్పత్రులు కాన్పు పెంపొందించాలని మాతృ మరణాలు శిశు మరణాలు లేకుండా చూడాలని మండలం పరిధిలో ఉన్నటువంటి గ్రామాల లోకీటక జనని వ్యాధులైనటువంటి మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు, అదేవిధంగా గ్రామాల నందు క్షయ వ్యాధి రిజిస్ట్రేషన్ పెంపొందించాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జి రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య, ఏఎన్ఎం,పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ప్రవేశన్ 2కే25

**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రవేశన్ 2కే25లో భాగంగా ఫ్రెషర్స్ డే, ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎర్రగుంట్ల ఎస్. విశ్వనాథరెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగభూషణం, సి.కె.దిన్నె ఇన్‌స్పెక్టర్ బి.బాల మద్దిలేటి, ప్రఖ్యాత మోటివేటర్ చంద్రశేఖర్‌రాజు (ఛైర్మన్ ఆఫ్ ఐసీఏఐ కర్నూలు బ్రాంచ్) హాజరయ్యారు. కార్యక్రమంలో మొదట వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి మాట్లాడుతూ బీటెక్, ఎంబీఏ, డిప్లమో, లాటరల్ ఎంట్రీ 2025-26 సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఆహ్వానం పలికి రేపటి మీ ఆశయ సాధనకు మీ ఉజ్వల భవిష్యత్తును మా ఎస్ఆర్ఐటీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్‌గా నేను, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు నిరంతరం పాటు పడతామన్నారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతో పాటు చెడు అలవాట్లను దరి చేరనీయకుండా భవిష్యత్తును మలుచుకోవాలన్నారు. కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ప్రవేశాల ద్వారా కళాశాల దినదినాభివృద్ధి జరుగుతోందని నెగిటీవ్ ఆలోచనలు మానుకొని పాజిటీవ్ ఆలోచనలు ఉండాలని తెలిపారు. గౌరవ అతిథులు మాట్లాడుతూ ఇప్పుడు మీరందరూ కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టారని ఒక ప్రణాళికతో మీ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని శిల శిల్పంగా రూపుదిద్దుకోవాలంటే ఎన్నో ఉలి దెబ్బలు భరించినట్లు విద్యార్థులు ఆ దశలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనాలన్నారు. అప్పుడు ఒక కొత్త పుస్తకంలా అందులో ఉన్న తెల్ల కాగితాలను వమీరు వమీ భవిష్యత్తు కోరకు మీరే రాసుకోవచ్చన్నారు. మోటివేటర్ చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ నాలెడ్జ్ నెట్‌వర్క్, క్రియేటివిటీ అలవరచుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం ఫ్రెషర్స్ డే వేడుకలలో సీనియర్ విద్యార్థులు తమ జూనియర్లను ఆహ్వానం పలికి నృత్యాలతో సందడి చేశారు. వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి విద్యార్థులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి



**లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి షఫీ నాయక్ నేడు రాయచోటి మార్కెట్ యార్డు నందు ఉదయం 11 గంటలకి ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా మండల టీడీపీ , జనసేన , బీజేపీ కూటమి నాయకులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల టీడీపీ ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ , మార్కెట్ యార్డు చేర్మెన్ డాక్టర్ షఫీ నాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాణస్వీకానికి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక శాఖ మంత్రి కింజారపు అచ్చేనాయుడు, రోడ్లు మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి , ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వంటి అతిరదుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయుచున్నారని కావున ప్రతి ఒక్క తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలనని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఉదయం ఎనిమిది గంటలకి స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి బాణసంచాపేలుడ్లు తో, కోలాటల నడుమ భారీ జన సమూహం గా బయలుదేరును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాండ్ల రామాంజనేయులు, డీలర్ అన్వర్, కావలి ఆంజనేయులు, మల్లికార్జున్ నాయుడు, వీరభద్ర నాయుడు, శంకర్, హేమంత్, గంగయ్య, సునీల్, బాబు, రామకృష్ణ సయ్యద్ మసూద్, వెంకటరమణ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిటెక్ రవి కృషితో బస్ సౌకర్యం



**వేంపల్లె : సెప్టెంబర్ 10:(ప్రభాత వార్త)**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) కృషితో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి బస్ సౌకర్యం కల్పించినట్లు ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పనిచేసే వివిధ అధ్యాపక, సిబ్బందికి, ప్రజలకు ఈనెల 11 నుంచి ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకీ బస్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. వేంపల్లె, ఇతర ప్రాంతాల నుంచి ఇడుపులపాయ ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి బస్ సౌకర్యం కల్పించారన్నారు. బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్,యూనిట్ సభ్యులు జబి ఉల్లాహ్, నాయకులు మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి ఫయాజ్, ,బాల కృష్ణ రెడ్డి మస్తాన్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## పోలతల హుండీ లెక్కింపు..



**పెండ్లిమర్రి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం గంగనపల్లి గ్రామం, శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల క్షేత్రం నందు బుధవారం ఉదయం 9 గంటలకు సహాయ కమిషనరు ధర్మదాయ శాఖ కడప వారు జి.మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహనాధికారి కృష్ణా నాయక్, టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం హుండీ ద్వారా రూ.10,22,439 ఆదాయం వచ్చిందన్నారు. అలాగే శ్రీ అక్కదేవతల దేవస్థానం హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ.18,35,392, శ్రీ బండెన్న స్వామి దేవస్థానం హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ.73,508, శ్రీ పుట్టాంజనేయ స్వామి దేవస్థానం హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ.47,114, అన్నదానం ద్వారా వచ్చిన ఆదాయం రూ.1112లు కలిపి రూ.29,79565 వచ్చిందన్నారు. వెండి 5.500 గ్రాములు సుమారు బంగారం 0,0,41 గ్రాములు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, పెండ్లిమర్రి పోలీసు సిబ్బంది, సేవకులు, భక్తులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):**

ఈ నెల 13,14 తేదీలలో విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగబోయే జనవిజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఎ.డి. దేవదత్తం, జిల్లా గౌరవసలహాదారులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి లు తెలిపారు. ఇందు లో భాగంగా బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలు, భయాలు, అవి శ్వాసాలను తొలగించి, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల ప్రధాన కార్యదర్శి పవన్కుమార్, లాజరయ్య, గోపవరం మండలం ప్రదాన కార్యదర్శి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నిన్ను నీవు తెలుసుకోవడమే ధ్యానం.... స్వామి తురీయానంద సరస్వతి

**గోపవరం. సెప్టెంబర్.10 ప్రభాతవార్త.**

రామకృష్ణ సేవా సమితి బద్వేలు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగవద్గీత సప్తాహ కార్యక్రమంలో నాలుగో రోజున ముఖ్యఅతిథిగా చిన్మయా మిషన్ కడప అధ్యక్షులైన స్వామి తురియానంద సరస్వతి వారు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో స్వామి వారు తమ ప్రవచనములో భక్తులకు భగవద్గీతలోని అమూల్య విషయాలను బోధించారు. ధ్యానము ఎలా చేయాలి? ఎందుకు చేయాలి? ఎలాంటివాడు ధ్యానం చేయగలుగుతాడో చిన్న చిన్న ఉదాహరణలతో భక్తులకు అలరించే విధంగా తమ ప్రవచనాన్ని సాగించారు .ఆత్మ సాక్షాత్కారం కొరకు, ముక్తి కొరకు ,మరియు ఆనంద స్థితి కొరకు ధ్యానం చేయాలని బోధించారు. నీవు ఎవరు ?అనగా నిన్ను నీవు తెలుసుకోవడం కొరకు ధ్యానం చేయాలి . తదేకమైన దృష్టి ,చింతన చేయడమే ధ్యానం. రామకృష్ణ పరమహంసతన భక్తులతో కోరికలను మరియు ధనం పై ఆశ వదులుకోవాలని బోధించేవారు. అనగా లౌకిక విషయాల మీద ఆశ లేకపోతే మీ దృష్టి భగవంతుని మీద స్థిరంగా,పూర్తిగా మరలుతుంది. అప్పుడు ధ్యానము బాగా అబ్బుతుంది అని సెలవిచ్చారు. నీవు ఎవరు? ఎందుకు వచ్చావో తెలుసుకోవడానికి ధ్యానం చేయాలి. నీ యొక్క ఆలోచనలను, జ్ఞాపకాలను ఆధీనంలో ఉంచుకున్నప్పుడే ధ్యానం చేయగలుగుతావు. ధ్యానం చేయాలని అనుకునేవాడు ఏకాంత ప్రదేశాన్ని ఎన్నుకోవాలి. అలజడులు లేని వాతావరణం లోన, ఇంద్రియాలను అదుపులో ఉంచుకుని ,ఏకాకి గా ధ్యానానికి పూనుకోవాలి. వస్తువుల మీద దృష్టి





మరలకుండా ఉండాలి. శుభ్రమైన ప్రదేశాన్ని ,స్వచ్ఛమైన ప్రదేశాన్ని ఎన్నుకోవాలి. అప్పుడు ధ్యానం సాగడానికి వీలవుతుంది. వైద్యరంగ నిపుణులు కూడా అనేక రుగ్మతలు కూడా ధ్యానం ద్వారా నయమవుతాయి అని సూచిస్తున్నారు. అతిగా భుజించిన వానికి ఉపవాసం ఉన్నవారికి ధ్యానం దృష్టి ఉండదు అని చెప్పారు. ఇలా ధ్యానం మీద ఉన్న అనేక రహస్యాలు ఎన్నో భగవద్గీతలో ఉన్నాయని బోధించారు. భగవద్గీతను బాగా అర్థం చేసుకుంటే నిన్ను, నీవు తెలుసుకోవడం చాలా సులభం అని స్వామివారి బోధించారు. ప్రవచన కార్యక్రమానికి భక్తులు 300 మంది పైగా పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ప్రసాద వితరణ జరిగినది. నిర్వాహకులైన రామకృష్ణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు పత్రికా ముఖంగా ప్రజలను ఈ విధంగా మిగిలిన మూడు రోజులు ఈ భగవద్గీత సప్తాహ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకున్నారు దీని ద్వారా భగవద్గీత లో నిమనకు తెలియని అనేక నూతన విషయాలను మనం తెలుసుకోవచ్చు అందరూ హాజరు కావాలని కోరినారు.